# భాగ్యాదివారము నోము

పూర్వ కాలములో ఒక రాజ్యాన్ని పరిపాలిస్తు న్న మహారాజుకు ఒక కుమార్తె కలదు. ఆమె పేరు భాగ్యలక్ష్మి. మహారాజు మంత్రికొక కుమార్తె ఆమె పేరు సుబ్బలక్ష్మి వీరిద్దరూ ఎంతో అన్యోన్యంగా వుండేవారు. వీరిద్దరిచేత వీరి పెద్దవ్వూ భాగ్యాదివారము నోము నోయించారు. మంత్రి కుమార్తె శ్రద్ధా భక్తులతోనోము నోచినది. రాజు కుమార్తె నోముపట్ల భక్తి శ్రద్ధలు లేకుండా నోమును నిర్లక్ష్యంగా చేసింది. నోము నోచిన ఫలితముగా మంత్రి కుమార్తెకు సిరిసంపదలు సుఖభోగాలు కలిగాయి. రాకుమార్తేకు ఇవేవికలగలేదు. అష్టకష్టాలు అనుభవిస్తూ నా అన్నవారెవ్వరు ఆదరించక అడవులపాలైనది.

అడవుల వెంబడి తిరుగుతున్నా ఆమెను పార్వతిపరమేశ్వరులు చూసి వృద్ధ దంపతుల వేషములో ఆమెదగ్గరకు వచ్చి కుశల ప్రశ్నలు వేశారు. అమ్మాయి నువ్వు భాగ్యాదివారమునోమును నిర్లక్షముగా చేసి అపరాధం చేసినావు. అందువల్లనే నీకీ దుర్భర పరిస్థితి ఇప్పుడైనా భక్తిశ్రద్దలతో భాగ్యాదివారము నోమును ఆచరించు నీ కష్టములు తొలగిపోతాయి. ఇహపరాలలో సుఖపదతావు. అని చెప్పి అదృష్యమయినారు.

తన తప్పును తెల్సుకున్న రాజకుమార్తె భాగ్యలక్ష్మి గురి కుదుర్చుకున్నది. స్తిమితపడి నగరానికి చేరుకున్నది. ఎలోపము లేకుండా భక్తి శ్రద్దలతో భాగ్యాదివారము నోము నోచుకుని ఉద్యాపన చేసుకున్నది.

ఉద్యాపన: పట్టు గుడ్డతో అన్నుకుట్టని రావికలగుద్దను చేతలో పరచాలి. నల్లపూసలు, మంగళసూత్రం, పసుపు, కుంకుమ, దక్షినతాంబూలాలతో ఆ చేతలో పరచిన రావికపై వుంచి మరొక చేతతో మూయాలి. దానిని ఒక ముత్తైదువునకు వాయనమివ్వాలి. సంవత్సరమంతా ప్రతి ఆదివారము ఈ నోమునోచి ఈ కథను చెప్పుకుని అక్షంతలు శిరస్సున వేసుకోవాలి. ఈ వ్రతానికి భక్తి ప్రదానం. అలా భక్తి శ్రద్ధతో ఈ నోమును నోచి రాజకుమార్తె భాగ్యలక్ష్మి ఇహమ్లొ భాగాన్ని సుఖాన్ని పరమలో ముక్తిని పొందింది.

sakalapoojalu